కోడూరు.. అభివృద్ధి జోరు

ఉద్యాన కేంద్రంగా పేరొందిన రైల్వేకోడూరు గత రెండు ప్రభుత్వాలలో అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులతో కోడూరు దశదిశా మారాయి. మౌలిక వసతుల కల్పన నుంచి నగరాలతో పోటీపడేలా మండలంలో పనులు జరిగాయి. కొత్త సొబగులద్దుకుని కోడూరు ముఖచిత్రమే మార్చేంది. నాడు – నేడుతో బడుల గతిని మార్చి, గ్రామాల్లో సుపరిపాలన కోసం సచివాలయం వ్యవస్థ, పేదల ఆరోగ్యం కోసం డా. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, రైతులకు సేవలందించేందుకు ఆర్బీకేలు ఇలా అన్ని వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యం కల్పిస్తూ అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. రైల్వేకోడూరు మండలంలో ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై 'సాక్షి' కథనం.

– రైల్వేకోడూరు అర్బన్



నూతనంగా ప్రారంభించిన ఆస్పత్రి

- మండలాభివృద్ధికి ప్రభుత్వం సహకారం
- దశాబ్దాల సమస్యలు పరిష్కరిస్తున్న
- సంక్షేమంతో పేదల జీవితాల్లో మార్పు
- అభివృద్ధితో కోడూరు ప్రజలకు మెరుగైన సేవలు

ప్రజా వైద్యం కోసం 50 పడకల ఆస్పత్రి

మండలంలో ఎన్నో ఏళ్లుగా పేదలకు తీరని కలగా ఉన్న 50 పడకల ఆస్పత్రి, మార్చురీలు జగనన్న ప్రభుత్వం వచ్చాకే నెరవేరింది. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సుమారు రూ.15 కోట్లతో నిర్మాణం తలపెట్టి, పూర్తి చేశారు. అంతకుముందు కోడూరులో సరైన వైద్య సదుపాయం అందుబాటులో లేక పేదలు రాజంపేట, తిరుపతి పట్టణాలకు చికిత్స కోసం వెళ్లేవారు. సామాన్యుల జేబులకు చిల్లుపడకుండా ఉండేందుకు ఆస్పత్రిలో అన్ని రకాల జబ్బులకు చికిత్స అందేలా చేసింది. అలానే అవసరమైన సదుపాయాలతో పాటు సిబ్బందిని అందుబాటులోకి తెచ్చింది.

గత రెండు ప్రభుత్వాల పాలన రైల్వేకోడూరు నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది. పాలకుల సహకారం అందక సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించకపోవడంతో నియోజకవర్గ పరిధిలోని కోడూరు పట్టణం, మండలం అభివృద్ధిలో వెనుకడుగులో ఉండేది. కానీ 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక కోడూరు మండలం సర్వతో ముఖాభివృద్ధి దిశగా పయనించింది. వైఎస్సార్‌సీపీ సహకారంతో మండలంలో రూ. 290 కోట్లతో వివిధ కార్యక్రమాలు పూర్తయ్యాయి.

కోడూరు మండలంలోని మారుమూల ప్రాంతాలలోనూ ఈ ఐదేళ్లలో సంక్షేమాభివృద్ధితో పరుగులు తీసింది. గతంలో ఏ ప్రభుత్వాలు దశాబ్దాల కాలంలో పరిష్కరించలేని రోడ్లు, బ్రిడ్జిలు ప్రభుత్వ ఆస్పత్రులు, సీసీరోడ్లు, ప్రభుత్వ భవనాలు, తాగునీటి సమస్యలతో పాటు డ్రైనేజీల సమస్యలను ఈ ఐదేళ్లలో పరిష్కరించారు. పట్టణ, హిందూ శ్మశాన వాటిక సుందరీకరించారు. ముస్లింలకు ఈద్గా స్థలం కేటాయించి రోడ్లపై ప్రార్థనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే సంక్షేమ లబ్ధి ప్రతి గడప తలుపు తట్టేలా చేశారు. కోడూరు పంచాయతీలో ప్రతి వార్డును యూనిట్‌గా పరిగణించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాక ఆయా వార్డులలో జరగాల్సిన మౌలిక వసతులతోపాటు ప్రజావసరాలకు తగట్టుగా పనులు జరిపించారు.

రూ.40 కోట్లతో కోడూరు - చిట్వేలి రోడ్డు విస్తరణ

ఎన్నో దశాబ్దాలుగా కోడూరు చిట్వేలి ప్రజలు రాకపోకలు సాగించడానికి సింగిల్ దారి 20 కిలోమీటర్లు ఉండేది. రోజూ ప్రమాదాలు జరిగేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రూ.40 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి శరవేగంగా జరుపుతున్నారు.

సీసీ రోడ్డులకు మహర్దశ



మూడు పంచాయతీలను కలిపే సీసీరోడ్డు

గ్రామీణ ప్రాతాలలో సీసీరోడ్లు గడిచిన 5 సంవత్సరాలలో మండలంలో గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల మహర్దశ పట్టిందని చెప్పాలి. ప్రతి పంచాయతీలో సీసీ రోడ్లు నిర్మించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కనక్టివిటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మించారు. దీని వల్ల ప్రజలకు రాకపోకలకు అన్ని రకాలలో ఉపయోగకరంగా మారాయి.

పేద పిల్లల భవిత కోసం



పట్టణంలోని కోడూరు క్యాంపస్‌లోని ఎంపీపీ స్కూల్

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న కార్యక్రమం మన బడి నాడు–నేడు. విద్యా వ్యవస్థ గతిని మార్చాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే కాక దేశ, అంతర్జాతీయ స్థాయిలోనూ ఎందరో మన్ననలు పొందింది. బడులలో మౌలిక సదుపాయాలు పెంచడమే కాక అన్ని సౌకర్యాలు కల్పిస్తూ బడుల గతిని మార్చేశారు. మండలంలో నాడు – నేడులో భాగంగా 71 పాఠశాలలను సుమారు రూ.26 కోట్లతో అభివృద్ధి చేసి వాటి రూపురేఖలు మార్చారు.

సంక్షేమం ఓ విప్లవం

పేదల జీవితాలలో వెలుగులు నిండాలని ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకొచ్చింది. అర్హతే ఆధారంగా కులమతాలు, పార్టీలకతీతంగా పథకాలను ప్రతి గడప తట్టేలా చేసింది. వివిధ పథకాల ద్వారా ఒక్క కోడూరు మండలంలోనే డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.201.03 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.



రైల్వేకోడూరులో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు

ఆర్బీకేల ద్వారా రైతులకు సేవలు



నూతనంగా నిర్మించిన ఆర్బీకే

గ్రామీణ ప్రాతాల రైతులు పంటలకు సంబంధించిన సమస్యలు తెలుసుకోవాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఒక పంచాయతీకి రూ.25 లక్షల చొప్పున నిధులతో 21 పంచాయతీలలో రైతు భరోసా కేంద్రాలు నిర్మించారు. అలాగే వ్యవసాయ సిబ్బందిని అందుబాటులోకి తెచ్చారు. దీంతో రైతులకు వారి వ్యవసాయానికి సంబంధించిన సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపిస్తున్నారు. అలానే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు అందేలా చేస్తున్నారు.

గ్రామాలలో వెలసిన సచివాలయ భవనాలు



రాఘవరాజపురం సచివాలయం

మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సాకారం చేసి చూపింది. గ్రామాల్లోని ప్రజల సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం అందించడంలో భాగంగా సచివాలయాలను గ్రామాల్లోనే ఏర్పాటు చేసింది. ఒక్కో పంచాయతీలో రూ.35 లక్షల నిధులతో సచివాలయ భవనాలను నిర్మించి, సిబ్బందిని ఏర్పాటు చేసింది. ప్రతి రోజూ స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ, సమస్యల పరిష్కరిస్తోంది. గత ప్రభుత్వంలో చిన్న సమస్యకు కూడా మండల కేంద్రానికి వెళ్లేవారు.

వేగంగా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు

మండలంలోని రైల్వేస్టేషన్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి లేక ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎంత మంది ప్రజాప్రతినిధులు ఉన్నా అండర్ బ్రిడ్జి ఏ ఒక్కరూ మంజూరు చేయలేక ప్రజల కష్టాలు వర్ణాతీతంగా మారాయి. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రూ.12 కోట్ల నిర్మాణాన్ని శరవేగంగా జరుపుతున్నారు. దీని వల్ల రోజూ మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే 20 గ్రామాల ప్రజలకు, 2000 మంది విద్యార్థులకు, రైతులకు ఉపయోగకరంగా మారనుంది.



పనులు జరుగుతున్న రైల్వే అండర్ టూవే బ్రిడ్జి

రెడ్డివారిపల్లెలో హై లెవల్ బ్రిడ్జి

వర్షాకాలం మొదలైందంటే చాలు కోడూరు వచ్చే రెడ్డివారిపల్లెతోపాటు 12 గ్రామాల వారు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గుంజనేరు వాగుపై ఉన్న బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయేవి. ఆ ప్రాంత ప్రజలు ఎంత మంది నాయకులకు తమ గోడు చెప్పుకున్న సమస్య పరిష్కారం కాలేదు. ఆ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న కొరముట్ల శ్రీనివాసులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులకు ఆమోదం లభించేలా చేశారు. రూ.13 కోట్లను మంజూరు చేయించి, పనులు మొదలయ్యేలాగా చేశారు. శరవేగంగా జరుగుతున్న పనులతో హై లెవల్ బ్రిడ్జి త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.



నూతనంగా నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి

సకల జనుల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



ప్రచారంలో భాగంగా గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

రాజంపేట రూరల్ : సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని జెడ్పీ చైర్మన్, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని ఎంజీపురం గ్రామ పంచాయతీలోని ఇసుకపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం కోసం విచ్చేసిన జెడ్పీ చైర్మన్ ఆకేపాటికి, వైఎస్సార్ సీపీ నాయకులకు స్థానిక గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చుతూ, పూలు చల్లుతూ, గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గడప గడపకు ఆకేపాటి వెళ్లి పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఒక ఓటు, అసెంబ్లీ అభ్యర్థిగా తనకు ఒక ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న చెప్పారంటే.. చేస్తారంతే అనే కొండంత నమ్మకం ప్రజల్లో ఉందని తెలియజేశారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీ కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం 130 సార్లు బటన్ నొక్కారని గుర్తు చేశారు. జగనన్న కోసం మీరు రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆకేపాటి మురళీ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, నాయకులు చొప్పా ఎల్లారెడ్డి, పీసీ యోగీశ్వర్‌రెడ్డి, డి.భాస్కర్ రాజు, టి.వేణుగోపాల్ రెడ్డి, బి.రామ్మోహన్, భరత్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజామోహన్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సందీప్ రాజు, కొట్టం శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతికి పట్టం కడదాం



సంక్షేమ, అభివృద్ధి ఫలాలను మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు, నాయకులు

చిట్వేలి : సంక్షేమ సారథి, పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కడదామని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నేతివారిపల్లిలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి కొరముట్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఐదేళ్లలో వైఎస్ జగన్ సంక్షేమ పాలనలో ఇంటింటికి జరిగిన లబ్ధిని, గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, వచ్చే ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ అమలు చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాహితం కోరే సీఎం ఎవరైనా ఉన్నారంటే అది వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా మరలా వైఎస్ జగన్ రావాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎల్‌వీ మోహన రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, వేదవ్యాస్, సతీష్, ప్రభాకర్ యాదవ్, సుధాకర్ రెడ్డి, కోటిరెడ్డి, ఎంపీపీ చంద్ర, కో – ఆప్షన్ సభ్యులు అన్సర్ బాషా, సర్పంచ్ బాలు, స్థానిక నాయకులు పిచ్చిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసేందుకే బాబు 'సూపర్ సిక్స్'

పెనగలూరు (ఓబులవారిపల్లె) : ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసేందుకే చంద్రబాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టోను తయారు చేశారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు అన్నారు. సోమవారం పొందలూరు పంచాయతీలోని చక్రంపేట, వడ్డికాలనీ, బీసీ కాలనీ, పొందలూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణకు సాధ్యమయ్యే వాటినే మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు చేతిలో ప్రజలు మోసపోయేందుకు ఇది 2014 కాదని 2024 అని గుర్తు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. చంద్రబాబు మాటలు విశ్వసిస్తే పథకాలు ఆగిపోతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పాలన

పుల్లంపేట : రైల్వేకోడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం జాగువారిపల్లి, హరిజనవాడ, అరుంధతివాడ, అనంతయ్యగారిపల్లి కాలనీలలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ఆధారంగా నవరత్నాలను అందజేశామన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారన్నారు. సంక్షేమాభివృద్ధి చేసిన జగనన్నను మరోసారి అందరూ కలిసికట్టుగా ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని గుర్తు చేశారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసుల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎంగా రావాలని యువ నాయకులు ముద్దా రామసుబ్బారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముస్తాక్, వైఎస్సార్‌సీపీ నాయకులు కుమార్‌రెడ్డి, రామనాథం, శంకర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హరినాథరెడ్డి, నరసింహారెడ్డి, రామిరెడ్డి, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట బరిలో 12 మంది అభ్యర్థులు

- ఇద్దరు నామినేషన్‌ల ఉపసంహరణ
- రాజంపేట ఆర్‌ఓ మోహనరావు వెల్లడి

రాజంపేట : రాజంపేట అసెంబ్లీ స్థానానికి ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని రాజంపేట రిటర్నింగ్ ఆఫీసర్ టి.మోహనరావు వెల్లడించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 26న నాటికి 14 మంది అభ్యర్థుల నామినేషన్‌లు అర్హత సాధించాయన్నారు. పాటూరు సుబ్బారెడ్డి, శంకరయ్య వీరబత్తిన అనే ఇద్దరు తమ వ్యక్తిగత కారణాలతో నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారన్నారు. 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయించామన్నారు. ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి (ఫ్యాన్), సుగవాసి సుబ్రమణ్యం(సైకిల్), కోటపాటి సుబ్బమ్మ (లయన్), దుగ్గనపల్లె సురేంద్రరెడ్డి (కాట్), దొమ్మరాజు హరిప్రసాద్‌రాజు (బ్యాటరీ టార్చ్), బుక్కే నాయక్ (కంకి, కొడవలి), గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి (ఎయిర్ కండీషనరు), రేనాటి రాఘవేంద్రవర్మ(ఆలమారా), రెడ్డం పెంచలయ్య (గ్లాస్), షేక్ మహమ్మద్ అలీ (డైమండ్), షేక్ సాల్మన్ (యాపిల్), హరిరాయల్ కోనేటి (బకెట్)లు పోటీలో ఉన్నారన్నారు. అందరి సహకారంతో నామినేషన్‌ల పర్వాన్ని విజయవంతంగా పూర్తి చేశామని ఆర్‌ఓ చెప్పారు. ఆర్‌ఓపాటు ఏఆర్‌ఓ ఇన్బనథన్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

సిద్దవటం : మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపంలోని మందగిరి శనేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం విస్తృతంగా వాహనాలు తనిఖీ చేసినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలన్నారు.



వైఎస్ జగన్ సీఎం అయ్యేలా ఆశీర్వదించండి

రాజంపేట : నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం సోమవారం ముమ్మరంగా కొనసాగింది. మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం అట్టహాసంగా చేశారు. ఈ ప్రచారంలో ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూదనరెడ్డి, నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రతినిధి పందుగాయల రత్నాకర్ పాల్గొని ఓటర్లతో మమేకమయ్యారు. సీఎం వైఎస్ జగన్ చేసిన నవరత్నాల గురించి వివరించారు. ప్రతి ఇంట మేలు జరిగిందని గుర్తుచేశారు. రాజంపేట లోక్‌సభ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి స్థానికుడని, అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి అని ఓటర్లకు వివరించారు. రెండవ సారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయ్యేలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం వారు పలువురు వ్యాపారులతో సమావేశమయ్యారు. గల్ఫ్ వైఎస్సార్‌సీపీ కన్వీనరు ఇలియాస్, కో – కన్వీనరు గోవిందు నాగరాజు, కువైట్ కో–కన్వీనరు మర్రి కళ్యాణ్, కువైట్ వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మీప్రసాద్‌యాదవ్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ నేతలు సుబ్బరామిరెడ్డి, తోట లక్ష్మీనారాయణ, పోలా సాయివైభవ్‌రెడ్డి పాల్గొన్నారు.

గెలుపు కోసం సైనికుల్లా పోరాడుదాం

నందలూరు (రాజంపేట) : గెలుపు కోసం సైనికుల్లా పోరాడి జగనన్నను మళ్లీ సీఎం చేయడమే మనందరి లక్ష్యమని, సంక్షేమ పథకాల ఆర్థిక పెంపుపై ప్రతి కుటుంబానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జెడ్పీటీసీ గడికోట వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డు మెంబర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా జంబు సూర్యనారాయణ వైఎస్సార్‌సీపీ తరపున గెలిచి నేడు తెలుగుదేశం పార్టీలో చేరి వార్డు మెంబర్ల మద్దతు మొత్తం తనకే ఉందని అవాస్తవ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం వార్డు మెంబర్లు ఎముక దుర్గయ్య, రాజశేఖర్, రేగిమడుగు శంకర, గాదెన నాగమణి, నాయనపల్లి ఆదినారాయణ, ఆనంది రామకృష్ణ, గిద్దలూరు వరలక్ష్మి మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి నాయకత్వంలో వారి విజయం కోసం మా వార్డుల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.



సత్యమ్మబండ వీధిలో ఓటర్లను కలుసుకొని అభ్యర్థిస్తున్న చల్లా మధు, రత్నాకర్, పోలా

నవరత్నాలతో జీవన ప్రమాణాలు పెంపు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని జెడ్పీటీసీ గడికోట సుబ్బారెడ్డి, నాయకులు ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గొబ్బిళ్ల త్రినాథ్, కరిముల్లా ఖాన్, పల్లె మాధవి, పల్లె గ్రీష్మంత్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రెడ్డివారి వీధి, బ్రహ్మంగారి వీధి, డీసీఎం రోడ్డు, ఇసుకపల్లి రోడ్డు, హరిజనవాడ, అమ్మవారిశాల వీధి, రైల్వే క్వాటర్స్‌లలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

ఆశీర్వదించండి.. అండగా నిలవండి

ఒంటిమిట్ట : రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి తనయుడు ఆకేపాటి భరత్‌రెడ్డి కోరారు. సోమవారం ఒంటిమిట్టలో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయనకు ఒంటిమిట్ట మండల నాయకులు, రాష్ట్ర గిడ్డంకుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మేకపాటి నందకిషోర్ రెడ్డి, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించారు. రాబోయే ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే జరిగే పథకాలపై అవగాహన కల్పించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.



ఓబులవారిపల్లె: మహిళకు మేనిఫెస్టోపై అవగాహన కల్పిస్తున్న సాయికిషోర్‌రెడ్డి

'వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి'

ఓబులవారిపల్లె : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా అయ్యేలా ఆశీర్వదించాలని మండల కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బోటుమీదపల్లె, బీసీ కాలనీ, దళితవాడ, ఎస్టీ కాలనీ గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నాయకులతో కలసి సాయికిషోర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన లబ్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రచారంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, వైస్ ఎంపీపీ గౌరీశంకర్‌రాజు, ఎంపీటీసీ పైడి గిరినాయుడు, సర్పంచ్‌లు జరుగు నారాయణ రెడ్డి, పోలి పాపిరెడ్డి, గంగురాజు, వైఎస్సార్‌సీపీ నాయకురాళ్లు చమర్తి గిరిజమ్మ, సంగరాజు మల్లేశ్వరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల పక్షపాతి జగన్



రాజంపేట టౌన్‌ ముస్లిం మైనార్టీ నాయకులతో శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం

రాజంపేట టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ మయాన జకియా ఖానం తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో జకియా ఖానం సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. బీజేపీ అగ్ర నాయకులు ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌లను తొలగిస్తామని చెబుతున్నారని, అందువల్ల రాష్ట్రంలో కూటమి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధిక శాతం ముస్లింలు పేదరికంలో ఉన్నారని గుర్తించి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. రాజశేఖర్‌రెడ్డి కల్పించిన రిజర్వేషన్ వల్ల అనేక మంది పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తద్వారా ఉన్నత విద్య అభ్యసించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోగలిగారన్నారు. ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను తొలగిస్తే ముస్లింలలో మళ్లీ పేదరికం పెరిగిపోయే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కులం, మతం అన్న తేడా లేకుండా అన్ని వర్గాలకు మేలు చేస్తున్న జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రాష్ట్ర ప్రజలు తప్పకు జగన్‌కు మద్దతుగా నిలుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.జాహిద్‌అలీ, వివిధ విభాగాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని పెద్దకారంపల్లెలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి కుమారుడు ఆకేపాటి సాయిఅఖిల్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

క్లుప్తంగా

సీఎం పర్యటనను విజయవంతం చేయండి



కార్యకర్తలతో సుధీర్‌రెడ్డి,శ్రీనాథరెడ్డి

పీలేరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 4 గంటలకు కలికిరిలో ముఖ్యమంత్రి పర్యటిస్తారన్నారు. పార్టీ మండల కన్వీనర్లు దండు జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, నాయకులు చిన్న, చైతన్యరెడ్డి, నాగరాజ నాయక్, శ్రీనాథరెడ్డి, అభిషేక్, చక్రధర్, రత్నాకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగసభకు తరలిరండి

గుర్రంకొండ: కలికిరిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ ముక్తియార్ అలీఖాన్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కలికిరి దగ్గరలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తారని తెలిపారు.

విరాళం అందజేత

చిన్నమండెం : మండల పరిధిలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లె గ్రామంలో మహాభారత యజ్ఞం కొనసాగుతోంది. సోమవారం బెస్తపల్లె గ్రామస్తులు, బెస్తపల్లె శేఖర రూ.37 వేలు మహాభారత నిర్మాణకర్త నిరంజన్‌రెడ్డికి విరాళం అందజేశారు. ఇందులో స్వర్ణలత ఉత్తర గోగ్రహణం, కీచకవధ ఘట్టాల గురించి వివరించారు.

మామిడికి కవర్స్‌పై అవగహన

పీలేరురూరల్ : మామిడి పంటకు కవర్ కవచం లాంటిదని ఉద్యానశాఖ అధికారి సుకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తలపుల పంచాయతీలో మామిడికి కవర్స్ కట్టడంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్మకాయ సైజులో మామిడి ఉన్నప్పుడు కవర్స్ కట్టడం వల్ల ఈగ బారిన పడకుండా కాయను రక్షించుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రైతులు షాబ్జాన్, జయబ్బనాయుడు, హెచ్‌వో దర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

గుర్రంకొండ: పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనెల 1 నుంచి 5 తేదీలోగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల బ్యాంకుల ఖాతాలకే మే, జూన్‌నెలల పింఛన్ డబ్బులు జమ అవుతాయన్నారు. వికలాంగులు, నడవలేని స్థితిలా ఉన్న వ్యక్తులకు నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరినవారితో సుధీర్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి

పీలేరురూరల్ : స్థానిక ఇందిరమ్మ కాలనీకి చెందిన దాదాపు 30 మంది యువకులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం పీలేరు, కేవీపల్లె మండలాల పారీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా, మస్తాన్, ద్వారకనాథ, గుణ, ఆకాశ్, మనోజ్, మదు, సాయి, రాజేష్, నవీన్ తదితరులు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు భువనేశ్వర్‌రెడ్డి, సురేష్ కుమార్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

వీరబల్లె (రాయచోటి టౌన్) : విద్యార్థులు చదువుతో పాటు దేశ భక్తి, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సమరసత సేవ ట్రస్ట్ సంస్థ జిల్లా సంయోజక్ శ్రీధర్ రాజు అన్నారు. సోమవారం వీరబల్లె మండలం ఓదివీడు గ్రామం కస్సా మాండవ్య నది సమీపంలో వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ సముదాయంలో బాలవికాస వార్షికోత్సవంలో భాగంగా పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఆధ్యాత్మికతతో పాటు దేశభక్తిని పెంపొందించేందుకు రాష్ట్రంలో ధా ర్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిన్నపిల్లల డాక్టర్ బయారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో చదవాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ చీపాటి వెంకట రమణారెడ్డి, జిల్లా మహిళ సహ కన్వీనర్ పీవీ రమణమ్మ, జిల్లా సహ సంస్కృతి ప్రముఖ్ టి. హరినాథ్, మండల సంయోజిక సుబ్బరామ రాజు, వెంకటరమణ, వెంకటేష్, సుబ్బరామయ్య, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె.. అభివృద్ధితో విలసిల్లె

రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లె మండలంలో ఈ ఐదేళ్లలో అభివృద్ధి పరుగులు తీసింది. ప్రభుత్వ పనితీరుతో గ్రామాల ముఖచిత్రాలు మారాయి. మౌలిక వసతులు సమకూరాయి. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముంగిట నిలపడంలో ప్రభుత్వం విజయం సాధించింది. – సంబేపల్లె

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

- సచివాలయ వ్యవస్థతో ప్రజలకు చేరువైన సేవలు
- ప్రభుత్వ పనితీరుతో మారిన గ్రామాల ముఖ చిత్రం



● కాలునీలు కాదు..ఊర్లు..

సొంతింటికలను ప్రభుత్వం సాకారం చేసింది. జగనన్న కాలనీల నిర్మాణంతో ఇది ఆవిష్కృతమైంది. రాష్ట్రంలోనే ఏర్పాటు చేసిన లే- అవుట్‌లలో నారాయణరెడ్డిపల్లె గ్రామంలో దాదాపు 6 వేల పైన ఇంటి నిర్మాణాలతో కాలనీ కాకుండా ఒక ఊరుగా మారింది. ఈ ఊర్లో ఎంతో మంది నిరుపేదలు నిర్మాణాలు చేపట్టి నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ విద్యుత్, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించిది. జాతీయ రహదారి నుంచి రూ.1.85 కోట్లతో 2.4కిలో మీటర్ల తారు రోడ్డును నిర్మించారు.

● పశువైద్యానికి ప్రాధాన్యత

మండలంలోని పశువైద్యశాల నేడు అదనపు పశుసంచాలకుల కార్యాలయం, వైద్యశాలగా సంబేపల్లె మండలం, చిన్నమండెం మండలాలకు సంబంధించిన పశువులకు సేవలందిస్తోంది. ఈ మండలాలలో పశుపోషకులు అధికం. దీంతో రూ.86 లక్షలతో పశువైద్యశాలను నిర్మించి సేవలందిస్తున్నారు.

● రైతు నేస్తాలు.. ఆర్బీకేలు



రైతుభరోసా కేంద్రాలు(ఆర్‌బీకే) అన్నదాతలకు నేస్తాలుగా మారాయి. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాలు, వ్యవసాయ పనులకు సంబంధించి ట్రాక్టర్‌లు, పంట నూర్పిడి పరికరాలు, మొదలైనవి ప్రభుత్వం రాయితీ ధరకు అందిస్తూ రైతుల పెట్టుబడి భారాన్ని తగ్గిస్తున్నాయి. మండల వ్యాప్తంగా రూ. 2.8 కోట్లతో అధునాతన పరికరాలతో రైతులు కోరుకున్న సేవలను ఆర్‌బీకేలు అందిస్తూ వారి వికాసానికి కృషి చేస్తున్నాయి.

● విలేజ్‌క్లినిక్‌ల ఏర్పాటు



ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు చేసింది. గతంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య సేవలు పొందే వారు. అయితే ప్రభుత్వం విలేజ్ క్లినిక్‌ల నిర్మాణం చేపట్టి గ్రామాల్లోనే మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చింది. వీటిల్లో సుశిక్షితులైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 10 విలేజ్ క్లినిక్‌లను రూ. 2.10 కోట్లతో నిర్మించి సేవలను అందిస్తున్నారు.

● అందంగా పాఠశాలలు



విద్యా విధానంలో ఓ విప్లవం వచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన బడి నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేశారు. డిజిటల్ విద్యను చేరువ చేసేస్మార్ట్ టీవీల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్(ఐఎఫ్‌పి) ద్వారా విద్య బోధించారు. బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పాఠశాలల్లో గాలి, వెలుతులు వచ్చేలా ఆరోగ్యకర వాతావరణం ఉండడంతో ఉత్తమ బోధన కొనసాగింది.

● రూపురేఖలు మారిన రోడ్లు



గతంలో మట్టిరోడ్లపై ప్రయాణం ఇబ్బందికరంగా ఉండేది. ఈ క్రమంలో ప్రభుత్వం గ్రామాల సర్వతో ముఖాభివృద్ధిలో భాగంగా తారు రోడ్ల నిర్మాణాలు చేపట్టింది.దీంతో గ్రామీణ రోడ్ల రూపురేఖలు మారాయి. ప్రయాణం సుఖవంతంగా మారింది.

● పౌరసేవలకు సచివాలయాలు



మండల వ్యాప్తంగా 12 గ్రామ సచివాలయాలను నిర్మించారు. ఇవి ఆయా గ్రామాల ప్రజల అవసరాలను తీరుస్తున్నాయి. వివిధ రకాల ధ్రువపత్రాలను సకాలంలో అందిస్తున్నాయి. మండల వ్యాప్తంగా 12 సచివాలయాలు నిర్మాణానికి రూ.4.80 కోట్లు ఖర్చు చేశారు. ఒక్కో సచివాయాన్ని రూ.40 లక్షల వ్యయంతో నిర్మించారు.

● ఆలయాల నిర్మాణాలు



ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది.మండలంలో శ్రీ గుహేశ్వరీ పశుపతి నాథ ఆలయం, శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ ఆలయం, శ్రీ దేవ పట్టమ్మ ఆలయాల నిర్మాణాలకు భారీగా నిధులు కేటాయించారు. నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆలయాల్లో ధూప,దీప నైవేద్యాలకు నిధులు అందజేసింది.

ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే సహించం



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ చింతల శివానందరెడ్డి

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతల శివానంద రెడ్డి

వాల్మీకిపురం : ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిపై విమర్శలు చేసేత సహించమని, ఆయను విమర్శించే స్థాయి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డికి లేదని, హత్యా రాజకీయాలు ఎవరివో ప్రజలందరికీ తెలుసని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతల శివానంద రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, వారి అనుచరులు టీడీపీ ప్రచార రథాన్ని తగలబెట్టించుకొని, వైఎస్సార్‌సీపీ నాయకులు తగలబెట్టారని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. 40 ఏళ్లుగా వాల్మీకిపురం మండలంలో మమ్మల్ని ప్రజలు ఆదర్శిస్తున్నారని, టీడీపీ ప్రచార రథాన్ని తగలబెట్టాల్సిన అవసరం మాకు లేదన్నారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని దుషించి మాట్లాడడం నీ స్థాయి కాదన్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సహకార సంఘం ఎన్నికల సమయంలో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి వర్గాన్ని నామినేషన్ వేయనీయకుండా పోలీసులను పెట్టి బయటకు పంపించేసి ఏకగ్రీవంగా నామినేషన్ వేయించడం దౌర్జన్యం కాదా అని ప్రశ్నించారు. నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు టీడీపీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టారో అడిగి తెలుసుకోవాలన్నారు. నల్లారి తనూజా రెడ్డి, వెనుక ఉన్న మహిళలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. టీడీపీ ప్రచార రథం దగ్ధం ఘటనపై పోలీసులు విచారించి దోషులను పట్టుకుంటారన్నారు. ఎమ్మెల్యేను ఏకవచనంతో మాట్లాడడం మానుకోవాలని కంభం నిరంజన్ రెడ్డికి హితవుపలికారు. కిషోర్ కుమార్ రెడ్డి హౌసింగ్ బోర్డు చైర్మెన్‌గా ఉన్నప్పుడు ఇండ్లు అమ్ముకుంది వాస్తవం కాదా అన్నారు. నిజం తెలుసుకున్న ప్రజలు రెండు సార్లు టీడీపీ అభ్యర్థిని తిరస్కరించారన్నారు. ఈ సారికి కూడా తిరస్కరిస్తారని, చింతల రామచంద్రారెడ్డిని మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు నీళ్లభాస్కర్, నరసింహులు, కేశవ రెడ్డి, మహబూబ్‌బాషా, రాయుడు, మునిభాస్కర్, ఆనంద, మదనమోహన్‌రెడ్డి, షాహెద్, సాధిక్, శివ, వరదమ్మ, శ్రీనివాసులు, రాజేష్, శ్యామ్, చలపతి, ఖాదరి, విశ్వ, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే జగనన్నకు శ్రీరామరక్ష



ప్రచారంలో పాల్గొన్న ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి, సందీప్ కుమార్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : రాష్ట్రంలో పేద ప్రజలకు అందించిన సంక్షేమమే జగనన్నకు శ్రీరామ రక్షగా నిలుస్తోందని వచ్చే ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సందీప్ కుమార్ రెడ్డి, జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పందిళ్లపల్లి పంచాయతీ పరిధిలోని బురుజుపల్లె, చలమకుంట వాండ్లపల్లె, జే వడ్డిపల్లి, పందిళ్లపల్లి, కస్సా, సోమలవాండ్లపల్లి, దిన్నెపల్లె, కొక్కంటివారిపల్లె, శ్రీరాంపురం, కోతలగుట్టపల్లె, రాచపల్లె, కుర్నూతల గ్రామంలోని ఎగువ, దిగువ వడ్డిపల్లి, వెంకటరాజుగారిపల్లె, మంగళపల్లెలలో స్థానిక సర్పంచ్‌లు సుబ్బమ్మ, రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఉదయగిరి ఎల్లమ్మ, జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజేంద్రనాథ్‌రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, శివారెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అజంతుల్లాలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగనన్నకు మరో అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతారన్నారు. చంద్రబాబు అమలుకానీ హామీలను ఇస్తున్నారని, ఆయన మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్‌లు ఎర్రంరెడ్డి, సిద్దక రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, వ్యవసాయశాఖ సలహామండలి సభ్యుడు రవిరాజ్, సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, సిద్దక నాగిరెడ్డి, కేశవయ్య, జనార్దన్ రెడ్డి, రెడ్డమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరమణ, కొండారెడ్డి, మల్‌రెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, మట్టి రెడ్డయ్య, జయరాం, సుబ్బయ్య, జయచంద్రారెడ్డి, మహేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల పక్షపాతి జగన్



ముస్లిం మైనార్టీ నాయకులతో జకియా ఖానం

రాజంపేట టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ మయాన జకియాఖానం తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో జకియా ఖానం సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. బీజేపీ అగ్ర నాయకులు ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌లను తొలగిస్తామని చెబుతున్నారని, అందువల్ల రాష్ట్రంలో కూటమి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కులం, మతం అన్న తేడా లేకుండా అన్ని వర్గాలకు మేలు చేస్తున్న జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఆమె కోరారు. వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.జాహీద్‌అలీ, వివిధ విభాగాల కన్వీనర్లు మసూద్ అలీఖాన్, హైదర్‌బాషా, అబ్దుల్ మునాఫ్, అక్తర్, ఖాజా మొహిద్దీన్, మొహమ్మద్ అలీ, మిర్యాల సురేఖ, గౌస్‌బాషా, అమీర్‌జాన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



రాయచోటిలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు



రాయచోటి అర్బన్: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి శివలలిత



చిన్నమండెంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి



వాల్మీకిపురం : ప్రచారం నిర్వహిస్తున్న చింతల సాయిక్రిష్ణారెడ్డి.

రాయచోటి టౌన్ : ప్రభుత్వ చొరవతో రాయచోటి పట్టణంలోని మాసాపేట అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మాసాపేటలోని 1, 31,34 వార్డులలోని వీధులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఆయా వార్డుల్లో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు.ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాసాపేట ప్రాంతం రాయచోటికి వేరుగా ఉండేదన్నారు. మాండవ్య నదిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించిన తరువాత రాయచోటి పట్టణంలో ఒక భాగంగా మారిందన్నారు. దీంతో మాసాపేటలోని మాసాపేట, గొల్లపల్లె, మునెప్పగారిపల్లె, వరిగ గ్రామాలు, రామాపురం మండలంలోని బండపల్లె, కుమ్మరపల్లెలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని తెలిపారు. అలాగే రాయచోటి పట్టణంలోని ప్రధాన భాగమైన మాసాపేటకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.50 కోట్లు నిధులు వచ్చాయని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైఎస్సార్ సీపీ మదనపల్లె పరిశీలకుడు హబీబుల్లాఖాన్, ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాసులరెడ్డి, కౌన్సిలర్లు సుగవాసి పద్మావతి, ఈశ్వర్ ప్రసాద్, జీఎండీ ఇమ్రాన్, జీఎండీ ఇర్షాద్, కో - ఆప్షన్ సభ్యుడు అయ్యావార రెడ్డి, యువసేన జిల్లా అధ్యక్షులు విక్కీ దేవేంద్ర, అమీర్, జావిద్, ఏవి రమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు జాఫర్ అలీఖాన్, పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు రియాజూర్ రెహామాన్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ నవరంగ నిస్సార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మర్ ఇందాదుల్లా, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి జబీవుల్లాఖాన్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల బుజ్జిబాబు, కోఆప్షన్ హజరత్ ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

రాయచోటి అర్బన్ : రాయచోటి అసెంబ్లీ, రాజంపేట పార్లమెంట్ స్థానాలనుంచి పోటీచేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి శివలలిత ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పట్టణంలోని కొత్తపేట ఏరియాలో కౌన్సిలర్ నరసింహారెడ్డితో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చలపతివీధి, పార్థసారధివీధి, కొత్తపేట మెయిన్‌రోడ్డు, ఏటిఎం ఎదురుసందు, సచివాలయం వీధి, హరినాధవీధి,డిబ్బలబడి ఏరియా, గాలివీడురోడ్డు, కందకంవీధి, ఆంజనేయస్వామి ఆలయం వీధులలో పార్టీకార్యకర్తలతో కలసి ప్రచారం చేశారు.అభివృద్ధి కొనసాగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిలకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు పోలు సుబ్బారెడ్డి, ఆనందరెడ్డి, గంగిరెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

చిన్నమండెం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిగా గెలిపించాలని జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండల కేంద్రంలోని కంసలవీధి, అరబ్‌వీధి, సంత బజార్, మాలపల్లిలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు బాబురెడ్డి, సర్పంచ్ నజీర్‌అహమ్మద్, ఎంపీటీసీలు ఏజాస్‌అలీఖాన్, రమేష్, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, మండల జేసీఎస్ కన్వీనర్ అంజనప్ప, వైసీపీ నాయకులు శేషారెడ్డి, సారుల్లా, జహీర్, సుగతుల్లా, సాదిక్, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, డీలర్ రమణ, బాబులు, జాబీద్, సజాద్, యహియాఖాన్, అజ్రు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌గుర్తుకు ఓటేయాలి

వాల్మీకిపురం : రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయిక్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మంచూరులో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు.కార్యక్రమంలో శంకర్ రెడ్డి, నాగరాజ, చిన్నా, ఆది రెడ్డి, రామనాథం, రమేష్, గోవర్దన్, సాయి, మల్లికార్జున, కరుణాకర్, అశోక్, సయ్యద్ బాషా, నరసింహులు, సాధిక్, ముబారక్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ

రాయచోటి : రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ఉప సంహరణ కార్యక్రమం పూర్తి చేశామని అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి రంగస్వామి తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈనెల 26 నాటికి 18 మంది అభ్యర్థులు నామినేషన్లను అర్హత సాధించగా, అందులో ముగ్గురు అభ్యర్థులు తమ వ్యక్తిగత కారణాలు వల్ల నామినేషన్లను ఉపసంహరించుకున్నారని తెలిపారు. ఉప సంహరణ అనంతరం 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

బరిలో నిలిచిన అభ్యర్థులు, వారి గుర్తులు

వైఎస్సార్ సిపి గడికోట శ్రీకాంత్ రెడ్డి (సీలింగ్ ఫ్యాన్), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, ,ఏబీ బకాష్ (హస్తం), టీడీపీ, మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి (సైకిల్), బహుజన సమాజ్ పార్టీ, బి ఆంజనేయులు (ఏనుగు), ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ, ఎం చిదంబరం రెడ్డి (గన్న కిసాన్), జాతీయ జనసేన పార్టీ, షిక్ జిలాన్ బాష (పక్షన్ స్టాండ్), నవరంగ్ కాంగ్రెస్ పార్టీ, షేక్ దర్బార్ అలీ (బకెట్), జై భరత్ నేషనల్ పార్టీ జి మధుసూదన్ (బ్యాటరీ టార్చ్), అన్న వైఎస్సార్ సీపీ, రేపన్ మనోహర్ (విజిల్), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ, షేక్ షపాబుల్ బాష (నిచ్చెన), లిబరేషన్ సిపి, ఎ హరికృష్ణ (బావి).

స్వతంత్రులు..:

వి నరేష్ కుమార్ రెడ్డి (ఎయిర్ కండీ షన్), షేక్ మహమ్మద్ గౌస్ (గ్యాస్ సిలిండర్), పి వెంకటరమణ (హార్మోనియం), శ్రీకాంత్ రెడ్డి (కరెంటు స్తంభం) ఎన్నికల బరిలో ఉన్న వీరికి గుర్తులు కూడా కేటాయించినట్లు రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యువ రంగస్వామి తెలిపారు.